## ప్రజలకు వేగవంతంగా ప్రభుత్వ సేవలనుఅందించండి ఆర్డిఓ ఆనందకుమార్

అమరాపురం మార్చి 4 ప్రభాతవార్త


మాట్లాడుతున్న ఆర్డీవో

మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ మంగళవారం తహసిల్దార్ లక్ష్మీనరసింహ, ఎంపీడీవో రామారావు, మండల సర్వేయర్ పుట్టరాజు తోపాటు గ్రామ సర్వే అసిస్టెంట్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను వేగవంతంగా ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పి. ఫోర్ సర్వే, వర్క్ ఫ్రం హోం, రైతులకు యూనిక్ ఐడీలు, ఫ్రీ హోల్డ్, రీ సర్వే తదితర కార్యక్రమాలపై చర్చించారు. అదేవిధంగా మండలంలో మోటేషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆర్డిఓ విలేకరులకు తెలియజేశారు. రెవిన్యూ పరమైన సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కూడా కృషి చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## 10 వ తరగతి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

పుట్టపర్తి (కల్చరల్), మార్చి 04, ప్రభాతవార్త


విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిలోని స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో వివేకానంద ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ఆర్ ఆర్ రాజు 10వ తరగతి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని పంపిణీచేశా రు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్, రెండు పెన్నులు, ఒక పెన్సిల్, లాంగ్ స్కేల్, ఎరేజర్, షార్ప్నర్, ఒక పౌచ్, హాల్ టికెట్ ఫోల్డర్ తదితర వాటిని పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించి పరీక్ష ఎలా వ్రాయాలో కొన్ని మెళకువల ను, చిట్కాలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రమాదేవి, సిబ్బందిమరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## రైతుల వెతలు ప్రభుత్వాలు గమనించాలి

### రైతు సమస్యలపై తాసిల్దార్‌కి వినతి జిల్లా రైతు సంఘం నాయకులు



రైతులతో సమస్యలపై తాసిల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సోమందేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతి రేక విధానలు, వాతావరణ పరి స్థితుల ప్రభా వంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నార ని, వారి వెతలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గమనించాలని రైతు సమస్యలపై రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు హరి ఆధ్వర్యంలో మంగళవారం ఇంచార్జ్ తాసిల్దార్ మారుతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధర, బీమా సౌకర్యం పట్టురైతల ప్రోత్సాహక బకాయిలు విడుదల చేయాలన్నారు. వ్యవసాయ మోటార్లకు ట్రాన్స్ఫార్మర్ ధరలు తగ్గించాలని విద్యుత్ అదనప చార్జీలు రైతులపై పడకుండా చూడాలని, మార్క్ మీటర్లు బిగించకుండా చర్యలు తీసుకోవాలని, పాలకు గిట్టుబాటు ధర కల్పించి 50 శాతం సబ్సిడీతో దానా అందించాలని, ప్రతి లీటర్కు పది రూపాయలు ప్రభుత్వ ప్రోత్సాహంగా అందించాలని కోరారు.పండ్ల తోట రైతులకు గిట్టుబాటు ధర మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి అన్ని చెరువులకు నీరు అందించాలన్నారు. పంట కాలువల నిర్వహణ ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే ఆలోచన వెంటనే ఉపసంహరించుకోవాలని,రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి భాస్కర్, నాయకులు విజయ భాస్కర్,,చేనేత కార్మిక సంఘం మండల నాయకులు రాజగోపాల్, లక్ష్మి నారాయణ, రామాంజి నేయులు, క్రిష్టప్ప, రామకృష్ణ, శ్రీనివాసులు, రైతులు నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

బత్తలపల్లి, మార్చి 4 ప్రభాతవార్త


ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న మహబూబ్ భాష

బత్తలపల్లి గ్రామానికి చెందిన షేక్ జిలాన్ సాబ్ కొడుకు షేక్ మహబూబ్ బాషా (30) ఊయల చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బత్తలపల్లి గ్రామానికి చెందిన షేక్ జిలాన్ భాష కుమారుడు షేక్ మహబూబ్ బాషా కదిరి రోడ్ లో పాన్ షాప్ పెట్టుకుని జీవనం చేసేవాడన్నారు. గత రెండు సంవత్సరాలుగా మద్యం తాగుడుకలవాటై అప్పుడప్పుడు మద్యం సేవించి వస్తుండడంతో భార్య తన తల్లిదండ్రులు అతడిని మందలించే వారని అయినప్పటికీ రాత్రి సమయంలో లేటుగా మద్యం సేవించి ఇంటికి వచ్చి తన భార్య ఏదైనా ప్రశ్నిస్తే ఆమెతో గొడవ పడేవాడని, నన్ను ప్రశ్నిస్తే నేను చనిపోతానని భయపడించేవాడన్నారు . రంజాన్ నెల ప్రారంభమైన తర్వాత కూడా మద్యం సేవించి ఇంటికి వస్తుంటే భార్య, తల్లిదండ్రులు మందలించినారన్నారు. అవేమీ పట్టని మృతుడు సోమవారం రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చాడన్నారు. ఇంట్లో భార్య తన కొడుకు ఏడుస్తుంటే ఇంటి బయటకి ఎత్తుకొని వచ్చి ఏడుపు మానిపించి ఇంటి లోపలికి వెళ్లేసరికి ఇంటిలోని లోపల రూమ్ లో గవాచీ కిటికీకి ఉన్న ఇనుప కడ్డీలకు వేసి ఉన్న ఉయ్యాల చీర కు ఉరి వేసుకొని వేలాడుతుండగా మహబూబ్ బాషా భార్య షేక్ బాను బేగం గట్టిగా కేకలు వేయగా చుట్టుపక్కల వారు, బంధువులు అక్కడికి వచ్చి మహబూబ్ బాషాను ఉరి నుండి తప్పించి బత్తలపల్లి ఆర్డిటి తీసుకొని వెళ్లేలోపు చనిపోయినట్లు తెలిపారు. మృతుడు మహబూబ్ బాషా భార్య షేక్ భాను బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సోమశేఖర మూర్తి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతునికి భార్యతోపాటు కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

## వెల్ఫేర్ ఫండ్ చెక్కు అందించిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, మార్చి 4, ప్రభాతవార్త:



చెక్కు పంపిణీ చేస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డ్ చెన్నప్ప కుటుంబానికి జిల్లా ఎస్పీ వి.రత్న వెల్ఫేర్ ఫండ్ క్రింద 15 వేల రూపాయలు చెక్కును అందించారు. కొత్తచెరువు మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన చెన్నప్ప 2024 జులై 15న అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ హోంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ కింద రూ, 15,000 ల చెక్కును చెన్నప్ప భార్య చంద్రకళకు జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వలి, హోంగార్డ్ ఇంచార్జ్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### నాయకులకు కార్యకర్తలకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సూచ

ధర్మవరం రూరల్ మార్చి 4 ప్రభాతవార్త

ఈనెల 14వ తేదీన పిఠాపురం చిత్రాలలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని జనసేన పార్టీ నూతన కార్యాలయంలో హిందూపురం పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల జనసేన పార్టీ ఇన్చార్జిలతో, పాయింట్ ఆఫ్ కాంట్రాక్టర్లు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యు, వీర మహిళలు, ముఖ్య నాయకులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనీ విని ఎరుగని రీతిలో పవన్ కళ్యాణ్ పేరు జనసేన పార్టీ గురించి దేశవ్యాప్తంగా చేర్చుకునే విధంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరి కృషి ఎంతో అవసరమని తెలిపారు. అంతేకాకుండా పిఠాపురానికి లక్షల్లో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. త్వరలో హిందూపూర్ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలో ఇన్చార్జిల ఆధ్వర్యంలో పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లతో సమావేశాలు నిర్వహించేలా చర్యలు కూడా చేపడతామని తెలిపారు.

## సికిల్ సెల్ వ్యాధికి చికిత్స తీసుకోకపోతే తక్కువ వయసులోనే మరణాలు

### - వజ్రకరూరు పీహెచ్‌సీ తనిఖీలో జిల్లా సికిల్ సెల్ నోడల్ అధికారి గంగాధర్‌రెడ్డి

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సికిల్ సెల్ నోడల్ అధికారి గంగాధర్‌రెడ్డి


హాజరైన వైద్య ఆరోగ్య సిబ్బంది

సికిల్ సెల్ వ్యాధికి సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే వ్యాధి సోకినవారు తక్కువ వయసులోనే మరణిస్తారని జిల్లా సికిల్ సెల్ నోడల్ అధికారి గంగాధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వజ్రకరూరు పీహెచ్‌సీను ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులు పరిశీలించారు. వార్డుల్లో పర్యటించి ఎల్‌సీడీసీడీ, ఆర్‌సీహెచ్, లెప్రసీ, వ్యాధి నిరోధక టీకాలు, మాతా శిశుసంరక్షణ, జనని శిశు సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు, గర్భిణీలకు అందించే కిల్కారి సేవలు గూర్చి వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలికు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ సికిల్ సెల్ ఉన్నవారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్‌గానూ, ఒకటి మామూలుగాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారన్నారు. వీరికి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతులు ఇద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టే పిల్లలకు రక్తకణంలోని రెండు జన్యువులూ వంపు తిరిగి ఉంటాయన్నారు. సికిల్ సెల్ రక్తకణాల జీవిత కాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటుందన్నారు. సికిల్ రక్త కణాలు నశించిపోయేంత వేగంగా కొత్త ఎర్రరక్తకణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి ఉన్నవారు రక్తహీనతకు గురవుతారన్నారు. ఈ వ్యాధి ఉన్న వారికి తగిన చికిత్స అందించకపోతే తక్కువ వయసు 10, 15 సంవత్సరాల్లోనే చనిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, జిల్లా కో ఆర్డినేటర్ ఫ్లోరిసిస్ ప్రివినేషన్ ఇంచార్జ్ ఆంజనేయులు, ఎంపీహెచ్ఈఓ గురుప్రసాద్, సూపర్‌వైజర్లు నాగశంకర్, సుశీల, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహిరంగ మల విసర్జనవల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు

### - బెలుగుప్ప ఎంపీడీఓ టి.లక్ష్మినారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సి.హర్ష
### - ఓడీఎఫ్ గ్రామాలు చిన్నముష్టూరు, ఇంద్రావతిలో పర్యటించిన బృందం


ఓడీఎఫ్ గ్రామం చిన్నముష్టూరులో వ్యక్తిగత మరుగుదొడ్డిను పరిశీలిస్తున్న బెలుగుప్ప ఎంపీడీఓ టి.లక్ష్మినారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సి.హర్ష

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త

బహిరంగ మల విసర్జనవల్ల ఎన్నో అనారోగ్య సమ స్యలు ఎదుర్కోవడమే కాకుండా విషకీటకాల బారి నపడే అవకాశాలు అధికంగా ఉంటాయని


సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని వాటిని కచ్చితంగా వినియోగించుకో వాలని బెలుగుప్ప ఎంపీడీఓ టి.లక్ష్మి నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సి.హర్ష సూచించారు. ఓడీఎఫ్ గ్రామాల తనిఖీలో భాగంగా మంగళవారం వారి బృందం మండల పరిధిలోని చిన్నముష్టూరు, ఇంద్రావతి గ్రామాల్లో పర్యటించింది. గ్రామంలో పలు గృహాలను సందర్శించి వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగిస్తున్నారో లేదో తెలుసుకొని ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ, సచివాలయాల్లో మరుగుదొడ్ల సౌకర్యం గూర్చి ఆరాతీసి ఆయా గ్రామాల్లోని తడి, పొడి చెత్తతో సంపద సృష్టి కేంద్రాలను పరిశీలించి వాటి నిర్వహణ, వానపాముల ఎరువుల తయారీ తదితర అంశాలపై స్థానిక అధికారులతో వివరాలు తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించడంతోపాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే రోగాలు దరిచేరకుండా ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎ.వి.రమణకుమార్, కె.యుగంధర్ తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలను సమిష్టిగా విజయవంతం చేద్దాం..!

### - సమన్వయ సమావేశంలో అధికారులతో ఆర్డీఓ ఏబీవీఎస్‌బీ శ్రీనివాసులు


సమావేశంలో మాట్లాడుతన్న ఆర్డీఓ ఏబీవీఎస్‌బీ శ్రీనివాసులు

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త

ఉరవకొండ గవిమఠ ంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి (కరిబసవస్వామి) బ్రహ్మోత్సవాలను సమిష్టిగా విజయవంతం చేద్దామని గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్‌బీ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈనెల 4వ తేదీ నుండి 11తేదీ వరకు జరగనున్న చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం బుధవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన జరుగగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, గవిమఠం సహాయ కమీషనర్, మేనేజర్ కె.రాణి, యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు, ఎంపీడీఓ బి.వి.రవి ప్రసాద్, అగ్నిమాపకశాఖ అధికారి బి.భీమలింగయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మఠం సహాయ కమీషనర్ కె.రాణి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వివరించారు. ఆర్డీఓ ఏబీవీఎస్‌బీ శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా 9వ తేదీన ఆదివారం జరిగే బ్రహ్మరథోత్సవం రోజు దాదాపు లక్ష మంది వరకు ప్రజలు పాల్గొనే అవకాశాలుంటాయని అంచనాలు ఉన్నాయని వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నీడ సౌకర్యం తదితరాలు కల్పించాలని ఆర్డీఓ ఆదేశించారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుంచే ఉచిత వైద్య శిబిరం, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. 10న లంకాదహనం రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. 108 అంబులెన్స్‌ను అందుబాటులో పెట్టుకోవాలని ఆర్డీఓ శ్రీనివాసులు సూచించారు. అనంతరం ఆర్డీఓ గవిమఠంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ సుంకన్న, విద్యుత్‌శాఖ లైన్‌మెన్ రమేష్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 239 ఫారం పాండ్లు మంజూరు

అగళి, మార్చి 4 ప్రభాతవార్త

ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లా కరువుతో సతమతవుతోంది. దేశంలో రాజస్థాన్‌లోని జై సల్మేర్ తర్వాత అతి తక్కువ వర్షపాతం గల జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లా, ఇక్కడ భూ గర్భ జలాలు పూర్తిగా తగ్గాయి, 1400 నుంచి 1500 అడుగులు తవ్వితేనే పాతాళగంగ కనిపిస్తుంది. ఒక్కో రైతు ఒక్కోసారి 10 నుంచి 20 బోర్లు తవ్విన దాఖలాలు ఉన్నాయి. పంటలను రక్షించుకోవడానికి బోర్లను తవ్వి అటు పంటను నష్టపోవడంతోపాటు బోర్లు తవ్వించి దానికి ఖర్చు పెట్టి ఆవిధంగా సైతం నష్టపోయారు రైతులు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం విరివిగా వేసవి కాలంలో ఫారం పాండ్లు తవ్వితే వర్షాకాలంలో వర్షం వచ్చి నీరు నిల్వ ఉండి భూ గర్భ జలాలు పెరుగుతాయన్న ఉద్దేశ్యంలో ఒక్క అగళి మ ండలానికే 239 ఫారం పాండ్లను మంజూరు చేసినట్లు ఏపిఓ శివన్న, ఈసి శ్రీధర్ తెలిపారు. సైజులను బట్టి 50వేలు, లక్ష, 1.5 లక్షలు, 2 లక్షల వరకు ఫారం పాండ్ల అంచనాలలో ఉంటుంది. వీటిని ఇప్పుడు విరివిగా తవ్వితే వర్షాకాలంలో వర్షం వచ్చి నీరు నిల్వ ఉంటుంది. అప్పుడు బోర్లు, బావులలో నీళ్ల సంవృద్ధిగా ఉంటాయి. అయితే ఇక్కడ ఒక జాగ్రత్త అవసరం. విరివిగా ఫారం పాండ్లు తవ్విన తర్వాత వర్షాకాలంలో నీళ్ల నిల్వ ఉంటాయి. ఆ సమయంలో చిన్నపిల్లలను ఫారం పాండ్ల వైపు పోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యాలు



పుట్టపర్తి (కలెక్టరేట్), మార్చి 4, ప్రభాతవార్త:

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పోలీసులు శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాలు వాటి నియంత్రణ చర్యలు.. అన్న అంశంపై జిల్లా పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మార్చి 8 వరకు జిల్లా వ్యాప్తంగా "మహిళా దినోత్సవ వారోత్సవాలు" నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ మేరకు శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా మంగళవారం పలు కళాశాలలో, పాఠశాలలో మహిళలు, విద్యార్దినిలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మంగళకర కళాశాలలో మహిళ పిఎస్ డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది కళాశాల విద్యార్థినిలకు మహిళా చట్టాలు , ఫోక్సో యాక్ట్ , సామాజిక మధ్యమాలు మరియు సైబర్ క్రైమ్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అదేవిధంగా మడకశిర లోని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాలలో పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, ట్రైనీ డిఎస్పి ఉదయ్ పావని, సిఐ రాజ్ కుమార్, ఆధ్వరంలో మహిళలపై జరిగే నేరాలు వాటి నియంత్రణ చర్యల పై మహిళా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలను ఎలా ఎదుర్కోవాలి ఉన్న విషయాలపై వివరించారు అదేవిధంగా కళాశాల యాజమాన్యాలకు కూడా కళాశాలలో జరిగేటి వంటి వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని తెలియజేశారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181,పోలీస్ హెల్ప్ లైన్ 100 లేదా 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 , నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

## వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించండి జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, మార్చి 4, ప్రభాతవార్త


వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రత్న

ఈనెల 8 వ తేదిన కోర్టు లలో జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని, అందులో వీలైనాన్ని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ వి .రత్న సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చాంబర్లో జిల్లా లోని డీఎస్పీ లు,సిఐలు ,ఎస్ఐల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసు లను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు మరియు కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు కేసులు పెండింగ్లో ఉన్న కక్షిదారులు వారి కేసులను లోక్ అదాలత్‌లో రాజీద్వారా పరిష్కరించు కొనే విధంగా చర్యలు చేపట్టాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయని వారికీ తెలియజేయాలని సూచించారు. ఇందులో ఎక్కువ కేసులు పరిష్కారానికి చొరవ చూపే సిబ్బందికి ప్రోత్సాహాలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా సందర్భంగా ఎస్పీ గతెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి , డి సిఆర్బి సిఐ శ్రీనివాసులు లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ముగిసిన దాదులూరు పోతలయ్య జాతర

కనగానపల్లి మార్చి 4 ప్రభాతవార్త


పూజలు అందుకుంటున్న పోతులయ్య

మండల పరిధిలోని దాదులూరు గ్రామంలో మంగళవారం శ్రీ దాదులూరి పోతులయ్య స్వామి జాతర ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున గావుల మహోత్సవంలో భాగంగా పోతురాజు ఆవహించి మేక పోతును గొంతు కొరికి రక్తం తాగాడు. ఈ కార్యక్రమాన్ని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వీక్షించారు.



భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న నాగభూషణ్ రెడ్డి

పోతులయ్య స్వామికి వేలాది గొర్రెలు, పొట్టేలు, మేకపోతులు, కోళ్ల బలి ఇచ్చారు. జాతర సందర్భంగా శ్రీ దాదులూరు పోతులయ్య స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శ్రీ బంగారు లింగమయ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయం ఉన్న గ్రామం అంతా భక్తులతో నిండిపోయింది. మహిళలు పెద్ద ఎత్తున గాజులను కొనుగోలు చేశారు. చిన్న పిల్లలు ఆట బొమ్మలను కొనుగోలు చేశారు. అలాగే భక్తులు ఎండ వేడిమిని తట్టుకోలేక కలింగర, జ్యూస్ లు తాగి ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందారు. ఈ జాతరకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి అలాగే కర్ణాటక రాష్ట్రం నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ.శ్రీదాదులూరి పోతులయ్య స్వామి జాతరలో భక్తులకు మంగళవారం నాగభూషణ్ రెడ్డి, ఎన్ ఆర్ ఫర్టిలైజర్, అనంతపురం ఆధ్వర్యంలో పదివేల మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు.

## రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

గుత్తి, మార్చి 4 ప్రభాతవార్త


సురేష్ (ఫైల్‌ఫోటో)


రైలు కిందపడి మృతి చెందిన సురేష్

గుత్తి జిఆర్‌పి పరిధిలోని రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి సురేష్ (25) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ నాగప్ప తెలిపారు. గుంతకల్లు మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన సురేష్ కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్‌లో ఫార్మసీ కంపెనీలో పనిచేస్తుండేవాడు. అయితే ఆర్థిక పరిస్థితుల కారణంగా యువకుడు గుత్తి రైల్వే స్టేషన్ సమీపంలోని కెఎం నెంబర్ 130 వద్ద మంగళవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు.యువకుని వద్ద వున్న సెల్‌ఫోన్ ఆధారంగా వారి కుటుంబసభ్యులకు సమాచారం అందచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి

### డిఎం అండ్ హెచ్ ఓ ఫిరోజ్ బేగం

చెన్నేకొత్తపల్లి, మార్చి, 04(ప్రభాతవార్త


ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న దృశ్యం.

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సిబ్బంది నిత్య మందు బాటిల్ ఉండాలని,, డిఎం అండ్ హెచ్ ఓ ఫిరోజ్ బేగం అన్నారు. మంగళవారం చెన్నెకొత్తపల్లి మండలం లోని ఎన్ఎస్ గేట్ పిహెచ్సిని డిఎం అండ్ హెచ్ ఓ ఫిరోజ్ బేగం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం పిహెచ్సిలోని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు అలాగే ఎన్సీడీసిడి సర్వే, క్రాస్ వెరిఫైడ్ ఎన్‌సిడిసిడి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె, డిఎం అండ్ హెచ్ఓ వారికి తమ అమూల్యమైన సూచనలు సలహాలు ఇచ్చారు, గ్రామీణ ప్రాంతాలలో వైద్య సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు డి ఎం అండ్ హెచ్ ఓ వెంట ఎన్ ఎస్ గేట్ పిహెచ్సి వైద్యాధికారి రవి నాయక్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

05ATP04_05ATP04.qxd 04-03-2025 PM 11:20 Page 1



## రైతుల పాదయాత్రను జయప్రదం చేయండి



రైతుల పాదయాత్ర పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, మార్చి 4 ప్రభాతవార్త**

రైతుల పాదయాత్రను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్, రబీలో పంటలు నష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం ఇవ్వాలని ఏడిసిసి బ్యాంకు ప్రభుత్వం ద్వారా ఏడిసిసి బ్యాంకు కేంద్ర సొసైటీలకు రెండు సంవత్సరాలుగా రైతుల క్రాప్ లోన్లకు వడ్డీ రాయితీలు రావడంలేదని, ఖరీఫ్ లోన్లకు వెంటనే వడ్డీ రాయితీ రైతులకు ఇవ్వాలని పప్పుశనగ దళారాలు క్వింటాలుకు 12 కిలోలు తీసుకుని రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ నెల 7వతేదీన ఉరవకొండ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు రైతు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిరీష, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, నాగార్జున, యర్రగుంటపల్లి రైతులు పాల్గొన్నారు.

## పంట వైవిధ్యంతోనే భూమికి జీవం పోద్దాం

**యల్లనూరు, మార్చి 4 ప్రభాతవార్త**



విత్తనశుద్ధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పంట వైవిధ్యంతోనే భూమికి జీవం పోద్దామని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ తెలియచేశారు. మండలంలోని తిమ్మంపల్లి గ్రామానికి చెందిర ఎరికలరెడ్డికి చెందిన రెండు ఎకరాల పొలంలో మంగళవారం పిఎండిఎస్ విత్తనాలు విత్తన శుద్ధి చేసి, ఘనజీవామృతంతో పాటు విత్తనాలు వేయడం జరిగింది. ప్రధాన పంటలు అయిన సజ్జ, ఆముదం, కంది, గోరుచిక్కుడు, అనుములు 20 రకాల జీవవైవిద్య పంటలు పెట్టడం జరిగిందని పిఎండిఎస్ వల్ల అన్ని రకాల పోషకాల పంటలకు అందుబాటులో వుంటాయని, కలుపు తగ్గుతుందని, భూమిలో తేమ నిలువ శక్తి పెరుగుతుందని భూమి కోతకు గురికాదని, పంట దిగుబడి పెరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ విజయ్, డివిజన్ ఇన్‌చార్జ్ బాబయ్య, మెంటార్ దేవేంద్రనాయుడు, డిజిటల్ వెంకటేశ్వర్‌రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ తిరుపాల్, ఐసిఆర్‌పిలు కళావతి, సాయికుమారి, రాణి, రైతులు పాల్గొన్నారు.

## లోకకళ్యాణార్థం సుదర్శన హోమం





హోమం నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న మహిళలు

**తాడిపత్రిటౌన్, మార్చి 4 ప్రభాతవార్త**

లోకకళ్యాణార్థం తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీలక్ష్మీసత్యనారాయణస్వామి, శ్రీఉమాసహిత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం అర్చకులు సుదర్శనహోమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా గణపతిపూజ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సుదర్శన హోమాన్ని దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే 108 మంది మహిళలచేత సామూహిక విష్ణుసహస్రనామపారాయణం గావించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి శ్రీలక్ష్మీసత్యనారాయణస్వామి, శ్రీఉమాసహిత చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకుని అనంతరం హోమాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## శ్రీకోనవీరాంజనేయస్వామికి అభిషేకాలు



**తాడిపత్రిరూరల్, మార్చి 4 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీరంగనాథస్వామి, శ్రీషిరిడిసాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.

## తొమ్మిదిన్నర గంటల్లో 1.25 ఎకరాల్లో వేరుశనగ పంట తొలగించిన యువరైతు

- కమలపాడుకు చెందిన రైతు వంశీకు అభినందనల వెల్లువ

**ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త**

వేరుశనగ పంటను పీకుతున్న యువరైతు వంశీ



వజ్రకరూరు మండలం కమలపాడు గ్రామానికి చెందిన యువ రైతు వంశీ అతి తక్కువ సమయంలో చేత్తో వేరుశనగ పంట తొలగించి అందరితో శభాష్ అనిపించుకున్నాడు. మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో వేరుశనగ పంట పీకడం మొదలుపెట్టిన యువరైతు వంశీ కేవలం 9.30 గంటల వ్యవధిలో (మధ్యాహ్నం 1 గంట వరకు) 1.25 ఎకరాల్లో పంటను తొలగించి అందరూ అవాక్కయ్యేలా చేశారు. సాధారణంగా ఒక ఎకరం భూమిలో పంట తొలగించడానికి కనీసం 14 మంది అవసరమవుతారని అలాంటిది వంశీ ఒక్కడే పంట తొలగించి అందరిని ఆశ్చర్యాన్ని గురి చేశాడని రైతులు చెబుతున్నారు. గ్రామస్తులు యువరైతు వంశీను అభినందనలతో ముంచెత్తి ఘనంగా సన్మానించి గ్రామంలో ఊరేగించారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల చర్యలు

**తాడిపత్రిటౌన్, మార్చి 4 ప్రభాతవార్త**

వేసవికాలం మొదలు కావడంతో తాడిపత్రి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు చేపట్టారు. ఎక్కడైనా తాగునీటి సమస్య వుంటే ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు తమ సమస్యను 7569049872కు సమాచారం తెలియచేస్తే నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తెలియచేశారు.

## మండలంలో సర్వేలు, పన్ను వసూలు వంద శాతం పూర్తి చేయాలి

- డి యల్ పీ ఓ విజయ్ కుమార్‌రెడ్డి



సచివాలయంలోని రికార్డులను పరిశీలిస్తున్న డియల్ పీ ఓ విజయకుమార్ రెడ్డి

**అనంతపురం రూరల్,మార్చి 04 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలంలో ఇంటీ పన్నులు, అదే విధంగా పంచాయితీ సర్వే వంద శాతం పూర్తి చేయాలని డి యల్ పీ ఓ విజయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ లోని సచివాలయం 1 ను ఆయన కక్కల పల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా తో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ వెబ్సైట్లో గ్రామ పంచాయితీలకు సంబందించిన ఇంటీ పన్నుల వివరాలు, పన్నేతరాలు, మరియు గ్రామ పంచాయితీ ప్రొఫైల్ కు సంబందించిన అన్ని వివరాలు నమోదుపై సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఇంటీ పన్నులు, పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

ఎంపీడీవో, ఈ ఓ ఆర్ డి, పంచాయతీ కార్యదర్శి



గ్రామంలోని ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

**అనంతపురం రూరల్, మార్చి 04 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రూరల్ మండల అభివృద్ధి అధికారి దివాకర్, రూరల్ మండల ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా తెలిపారు. రుద్రంపేట పంచాయతీ పరిధిలోగల పలు కాలనీలో గల సమస్యల పరిష్కారం కోసం వారు పంచాయతీలో ప్రర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ సమస్యల పైన ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు కాలనీ ప్రజలకు తెలియజేశారు.

## ప్రపంచాన్ని తన కన్నులతో చూడకుండానే

**శింగనమల, మార్చి 4 ప్రభాతవార్త**



వలలో పడ్డ పసికందు మృతదేహం



అంతిమ సంస్కారాలు చేస్తున్న యువకులు

మండల కేంద్రంలోని చిన్న కాలువ తూము వద్ద మంగళవారం యువకులు కొందరు చేపలు పట్టడానికి వల వేయడంతో వారి వలకు నెలలు వయస్సు ఉన్న పసికందు మృతదేహం పడింది. వారు బయటకు తీసి చూడటంతో గుర్తు తెలియని వారు అప్పుడప్పుడే ఆ పసికందును నీటిలో వదిలి వెళ్లినట్లు తెలుసుకున్నారు. తనకన్నులతో ప్రపంచాన్ని చూడకముందే మృతదేహమై నీటిలో తేలడంతో పలువురు గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పసికందు మృతదేహానికి అంతక్రియలు చేయడానికి ఎవరూ రాకపోవడంతో పోలీసులకు సమాచారం అందించి శింగనమల గ్రామానికి చెందిన ఆ నలుగురు యువకులు మానవత్వంతో ముందుకు వచ్చి ఆ పసికందుకు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## ఎమ్మెల్సీగా శ్రీనివాసులు నాయుడు ఎన్నికపై హర్షం

**అనంతపురం న్యూటౌన్, మార్చి 4 ప్రభాతవార్త**

ప్రతిష్టాత్మకమైన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పిఆర్‌టియు నేత డా.గాదె శ్రీనివాసులు నాయుడు విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా పిఆర్‌టియు నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, తిమ్మారెడ్డి, బాబయ్య, శ్రీరాములు, ఎంవి శివా రెడ్డి, ఎల్లప్ప, కేశవ నాయుడు, వైసీ ప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డి, బి.తిమ్మారెడ్డి, చిదంబరరెడ్డి, శ్రీనివాసులు, జయప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తు న్న గాదె శ్రీనివాసుల నాయుడును గెలిపించిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులకు అనంత పురం జిల్లా పక్షాన ధన్యావాదాలు తెలియజేస్తున్నామని, ఇకముందు కూడా వివిధ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి చేస్తుందన్నారు.

## చిరుత దాడిలో ఆవు దూడ మృతి

**బెలుగుప్ప, మార్చి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలో బ్రాహ్మణపల్లి తండాలో సోమవారం అర్ధరాత్రి కుష్మవతిబాయ్ తన ఇంటి ఆవరణంలో ఆవుదూడను కట్టి వేసి ఇంటిలో నిద్రిస్తుండగా చిరుత పులి దాడి చేసి ఆవుదూడను ఎత్తుకెళ్లి అడవిలో పడేసింది. దీనిని కుష్మవతి ఉదయాన్నే గమనించి వెతకగా అది అడవిలో దొరికింది. వెంటనే పశువైద్యాధికారి రమేష్‌కు, రమణేపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పెద్దన్నకు సమాచారం అందించి ఆవుదూడను చూపగా, వారు దానికి పోస్టు మార్టం నిర్వహించారు. ఆర్థికంగా 20వేలు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**రామగిరి, మార్చి 4 ప్రభాతవార్త**

ట్రాఫిక్ నిబంధనలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని రామగిరి ఎస్ఐ సుధాకర్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశశాల మేరకు మండల పరిధిలో కూడా వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను తప్పక పాటించాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతివాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను పర్యవేక్షించి జరిమాణాలను విధించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే జరిమానాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేశామని ఆయన తెలిపారు. వాహనదారులు సహకరించి రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించాలన్నారు.

## చదువులో రాణిస్తేనే మహిళలకు సముచిత స్థానం : సీడీపీఓ జయంతి



సర్పంచ్ పంచరత్నమ్మకు. సన్మానిస్తున్న ఐసిడిఎస్ సిడిపిఓ జయంతి.

**నల్లచెరువు,మార్చి 4, ప్రభాతవార్త**

చదువులో రాణిస్తేనే మహిళలకు సమాజంలో సముచిత స్థానం లభిస్తుందని ఐసీడీఎస్ నల్లచెరువు సీడీపీఓ జయంతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రాజెక్టు స్థాయి అంగన్వాడీ వర్కర్ల సమావేశంతో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఖాజీ రఫీమున్నీసా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక సర్పంచ్ పంచరత్నమ్మ అధ్యక్షత వహించగా సీడీపీఓ జయంతి, ఈఓపీఆర్డీ శకుంతల, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సీడీపీఓ జయంతి మాట్లాడుతూ మహిళలు చిన్నప్పటి నుంచి పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకున్నప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు చదువుకోవడం వల్లే అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన మహిళలు కూడా చదువులో ముందుకెళ్తే సమాజమే మారిపోతుందని తెలిపారు. సూపర్ వైజర్ రఫీమున్నీసా మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. బాల్య వివాహాల జోలికి పోకుండా ఆడపిల్లలను మంచిగా చదివించాలని అప్పుడే వారి శక్తి ఈ దేశానికి ఉపయోగపడుతుందన్నారు. చదువుకోవడంతోనే మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా బలపడతారని ఈఓపీఆర్డీ శకుంతల అన్నారు. అనంతరం ఉత్తమ సర్పంచ్ గా జాతీయ స్థాయి అవార్డు అందుకున్న నల్లచెరువు సర్పంచ్ పంచరత్నమ్మను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు పద్మావతి, జయమ్మ, లక్ష్మీదేవి, వెలుగు ఏపీఎం రమణప్ప, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, నల్లచెరువు, తనకల్లు, గాండ్లపెంట మండలాల అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## అటల్ ల్యాబ్ లో అదరగొట్టిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**నల్లచెరువు, మార్చి 4, ప్రభాతవార్త**



అటల్ ల్యాబ్ వివిధ ప్రయోగాల్లో సత్తా చాటిన విద్యార్థులు

మండల పరిధిలోని దేవి రెడ్డి పల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులో ప్రతిభ కనబరిచారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులు చూపరులను అబ్బరపరిచాయి. పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి మదియా, ఏడవ తరగతి విద్యార్థి సుస్మిత కార్డ్ బార్డర్స్ డిస్నీ రోబోను తయారు చేశారు. ఏడవ తరగతి చదువుతున్న సుస్మిత స్మార్ట్ స్మోక్ అలర్ట్ ప్రాయికాట్ ఎస్ క్రో ఫైవ్ యాక్సిడెంట్స్ స్టేషన్ అలెర్ట్ బజ్జర్ యంత్రాన్ని ప్రదర్శించిన విధానం చూపరులను ఆకట్టుకుంది. 9వ తరగతి చదువుతున్న భరత్ షయాన్ అనే విద్యార్థులు వాహనాలలో జరిగే ప్రమాదాలను నివారించడానికి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను అరికట్టేందుకు స్మార్ట్ ఆల్కహాలిక్ సెన్సార్ డేట్ అఫ్ యంత్రాన్ని తయారుచేసి ప్రదర్శించిన ప్రదక్షణ పలువురిని ఆలోచింపజేసింది. అంతేకాకుండా పాఠశాలలోని అటల్ ల్యాబ్ ను ఉపయోగించుకొని విద్యార్థులు పలు అంశాలపై ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణా ప్రతాప్ నాయక్, బాబా ఒకేషనల్ అటల్ ఇంచార్జి బాబా గైడ్ ఉపాధ్యాయురాలు సల్మా, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చిల్లర దుకాణం దగ్ధం



దగ్ధమైనదుకాణాన్ని పరిశీలిస్తున్న గ్రామ సర్పంచ్ మునే నాయక్

**తనకల్లు, మార్చి 04 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఏనుగుండు తండా ఉండే కొర్ర రామస్వామి నాయక్ కుమారుడు రమణ నాయక్. ఏనుగుడ్డు తండా రోడ్డు సమీపంలో చిల్లర దుకాణం పెట్టుకుని జీవనం కొనసాగించేవాడు మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో చిల్లర దుకాణం దగ్గమైంది అన్నారు అంతే కాకుండా ఎవరికో డబ్బులు ఇవ్వాలని అప్పు తెచ్చి రెండు లక్షలు ఇంట్లో పెట్టడంలో మొత్తం బూడిద అయిపోయాయని అంతేకాకుండా ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ కాపీలు రమణ కుమార్ రెడ్డి యొక్క చదువుకున్న సర్టిఫికేట్లు, భూమి పత్రాలు, ఎల్ఐసి బాండ్లు మొత్తం దగ్గమైనట్లు వారు తెలిపారు దాదాపు రూ.3లక్షల పైన నష్టం కలిగిందని గ్రామ సర్పంచ్ మునే నాయక్ గ్రామ ప్రజలు తెలిపారు ప్రమాదానికి గురైన కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సోలార్ వద్దు సాగు భూమి ముద్దంటూ సిపిఎం నాయకుల నిరసన



తహశీల్దారు దేవేంద్రనాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

**నంబులపూలకుంట, మార్చి 4 ప్రభాతవార్త**

సోలార్ వద్దు సాగు భూమి ముద్దు అంటూ సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం తహశీల్దారు నాయక్‌కు సోలార్ వద్దు అంటూ సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు రైతులు తెలిపిన వివరాల మేరకు.. తాత ముత్తాల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూమి ఎటువంటి ఆధారాలు లేకుండా ఉన్నాయి,క ఆబట్టి ప్రభుత్వం మొదట పట్టాలు పంపిణీ చేసి తర్వాత సోలార్ కోసం భూముల సేకరణ చేస్తే బాగుండు అనే అభిప్రాయం తెలిపారు. చాలా వరకు భూములలో బోరు బావులు మామిడి తోటలు, నిమ్మ చెట్టు ఉన్నాయని తెలిపారు. మూగ జీవాల కోసం కొంత మేర భూమి కేటాయించాలని తెలిపారు. గతంలో ఎన్‌పికుంట, కొత్తపల్లి, పెడబల్లి గ్రామాలలో సోలార్ హబ్ కోసం సుమారు 7 వేల ఎకరాలు సేకరిస్తే అక్కడి ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు ఇతర సన్నజీవాలు మేత కోసం అరణ్యయాతన అనుభవిస్తున్నాయని ఇది చూడలేని చాలా మంది రైతులు వీటినే నమ్ముకున్న రైతులు వాటిని అమ్ముకొని రోడ్డున పడ్డారని తెలిపారు. ఎలాగైనా భూమి ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- బాల్యవివాహాలు అరికట్టాలి
- మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ వరలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న పీడి వరలక్ష్మి



సమావేశానికి హాజరైన అంగన్‌వాడీలు

**ఓబుళదేవరచెరువు, మార్చి 4, ప్రభాతవార్త**

మహిళలు పురుషలతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని పీడి వరలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక షాదీమహల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి పీడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడి మాట్లాడుతూ... సమాజంలో స్త్రీ పరుషులు ఇరువురూ సమానమే అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే కుటుంబం, సమాజం బాగుపడుతుందన్నారు. ఇల్లాలు చదువు కుంటే ఆ కుటంబంలో వెలుగులు నింపి పిల్లలను ఉన్నత శిఖరాలకు చేరేందుకు దోహదం చేస్తుందన్నారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడ బాల్యవివాహం జరుగుతున్నా సంబంధిత అధికారులకు తెలిపి వాటిని వివాహాలు జరగకుండా ఆపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల్య వివాహాల వల్ల చిన్న వయసులోనే గర్భం దాల్చి పిల్లలను కంటే అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందన్నారు. అంతే కాకుండా మనసు పరిపక్వత చెందక పోవడంతో ఆ కుటంబంలో కలహాలు ఏర్పడి చిన్నాభిన్నమయ్యే పరిస్థితులను మనం చూస్తూనే ఉన్నామన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే హెల్ప్ లైన్ నంబర్ 1098కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మహేష్, ఐసిపిఎస్ నాగలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ సుదేష్ వర్మ, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, సత్యవతి, గంగాదేవి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లక్ష్మితో పాటు ఓడిసి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేక అసత్య ఆరోపణలు

-నేను ఎవరి భూములు ఆక్రమించలేదు

-ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణయాదవ్

**ముదిగుబ్బ, మార్చి 4 ప్రభాతవార్త**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ఆదినారాయణయాదవ్

రాజకీయంగా ఎదుర్కోలేక తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పెనుకొండ ప్రాంతంలో పల్లె రఘునాథరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్ ఒక సంస్థను ఏర్పాటు చేసుకుని వాటి ద్వారా భూములు కొనుగోలు చేశామన్నారు. ఆ వ్యవహారంలో 2018లో నేను కొన్న నా భార్య పేరిట రిజిస్టర్ అయిన భూమిని 2019లో విష్ణువర్ధన్‌రెడ్డి అదే భూమిని కొనుగోలు చేసినట్లు రిజిస్టర్ పత్రాలు సృష్టించారన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ భూముల వ్యవహారంలో నన్ను మోసం చేయాలన్న ఉద్దేశ్యంతో అనేకమార్లు అనేక విధాలుగా నన్ను ఇబ్బంది పెడుతూ వస్తున్నారన్నారు. అప్పట్లోనే వీరిపై పెనుకొండ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు వారిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదైందన్నారు. నకిలీ పత్రాలను సృష్టించిన కేసు ఇప్పటికీ కోర్టులో నడుస్తోందన్నారు. అంతేకాకుండా వీరి ఇద్దరి ప్రమేయంతో గత మూడు రోజులుగా నాపై వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజాలు లేవన్నారు. ముదిగుబ్బ మండలం ఏబిపల్లి తాండా వద్ద పేదల భూములు లాక్కున్నాని ఎటువంటి ఆధారాలు లేకుండా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఇక్కడికి వచ్చి నాపై ఆరోపణలు చేయడం తగదన్నారు. కూటమిలో వున్న కొంత మంది నాయకులు ఒక బిసి నాయకునిగా నేను ఎదుగుతుంటే వారికి కళ్లు మండే ఇలాంటి ఆరోపణలు చేస్తూ నన్ను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. నాపై వచ్చిన ఆరోపణలకు ఎలాంటి విచారణకై సిద్ధమని ఆయన పేర్కొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**ముదిగుబ్బ, మార్చి 4 ప్రభాతవార్త**



బాధితులతో మాట్లాడుతున్న రామకృష్ణ

మండలంలో ఒక ప్రజాప్రతినిధి చేసిన భూ కబ్జాలపై రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసు కెళతామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ముదిగుబ్బ మండలంలోని ఏబిపల్లి తాండాను రామకృష్ణ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు పాసుపుస్తకాలు వున్నాయని అయితే ఒక ప్రజాప్రతినిధి కుటుంబసభ్యుల పేరు మీద ఆన్‌లైన్‌లో పొందుపరిచారని అంతేకాకుండా ఆ భూములను బ్యాంకులో తనఖా పెట్టి రుణాలు తీసుకున్నారని వీటిపై అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి బాధితులు తీసుకొచ్చినా వారు పట్టించుకోవడంలేదన్నారు. దాదాపు కొన్ని ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని వీటిపై ఈ నెల 7వతేదీన రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కబ్జాలకు సహకరించిన అధికారులు ఎక్కడ వున్నా వారిపై చర్యలు తీసుకునే విధంగా మంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ ఆక్రమణలపై సీనియర్ ఐఎఎస్ అధికారితో దర్యాప్తు జరిపిస్తామన్నారు. ఈ ఆక్రమణలపై బాధితులకు అండగా వుంటామని బాధితులకు భరోసా ఇచ్చారు. అధికారులు స్పందించకపోతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు.

## ప్రాథమికోన్నత పాఠశాలగానే కొనసాగించాలి

**అమడగూరు, మార్చి 4 ప్రభాతవార్త**

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలోని ఎంపియుపి పాఠశాలను యదావిధిగా ప్రాథమికోన్నత పాఠశాలగానే కొనసాగించాలని ఏ.కొత్తపల్లి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు మంగళవారం ఎంఇఒ జిలాన్‌బాష, అమడగూరు హెచ్ఎం శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ.కొత్తపల్లి ఎంపియుపి పాఠశాలను ప్రాథమిక పాఠశాలగా డిగ్రేడ్ చేసి మిగిలిన 6,7.8 తరగతులను అమడగూరు పాఠశాలలో విలీనం చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నామని వారు అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వల్లిపి రంగరాజు, మంజుల, మణికంఠ, రామాంజి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం →



